నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న మాలమహానాడు నాయకులు

సుప్రీంకోర్టు తీర్పుపై నిరసన

అచ్చంపేట, ఆగస్టు 11 : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడాన్ని నిరసిస్తూ అచ్చంపేటలో ఆదివారం మాలమహానాడు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. పట్టణంలోని లింగాలరోడ్డులో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పాత్కుల శ్రీశైలం మాట్లాడుతూ.. రాజ్యాంగంలోని 341ఆర్టికల్ ప్రకారం ఎస్సీలను విభజించే అధికారం సుప్రీంకోర్టుకు లేదని, రాష్ట్రపతి అన్ని రాష్ట్రాల గవర్నర్ల ద్వారా పార్లమెంట్‌లో చర్చించిన తర్వాతే అధికరణ ఉంటుందన్నారు. ప్రధానమంత్రి మోడీ కుట్రలో భాగంగా సుప్రీంకోర్టు ద్వారా అనుకూలంగా తీర్పు ఇప్పించారని ఆరోపించారు. తీర్పును వెనక్కి తీసుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు హరిశ్చంద్ర, సూరయ్య, నారాయణ, వెంకటస్వామి, రాములు, శ్యామ్, బాలస్వామి, వెంకటయ్య, గోపురవి, విష్ణు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే అవసరం

సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పల వెంకటేశ్

కల్వకుర్తి, ఆగస్టు 11 : ఆత్మరక్షణకు కరాటే అవసరమని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేశ్ అన్నారు. ఆదివారం కల్వకుర్తిలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 2 వ జాతీయస్థాయి ఓపెన్‌టూ ఆల్ కరాటే చాంపియన్ షిప్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దుండగుల నుంచి ఆత్మరక్షణ కోసం కేవలం బలమే కాకుండా నైపుణ్యం కూడా ఉండాలన్నారు. కార్యక్రమంలో జనార్దన్‌రెడ్డి, బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు గణేశ్, సురేశ్‌గౌడ్, సురేందర్, నాగరాజు, భీమయ్య, కృష్ణ, లక్ష్మయ్య, గంగాధర్ పాల్గొన్నారు.

వసతిగృహంలో సమస్యలు పరిష్కరించాలి

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

వెల్దండ, ఆగస్టు 11 : మండల కేంద్రంలోని బీసీ వసతిగృహంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు సంతోష్ డిమాండ్ చేశారు. ఆదివారం వసతి గృహాన్ని స్థానిక విద్యార్థిసంఘాల నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మురుగుకాల్వ ఉండడంతో దోమలు అధికమయ్యాయని, గదులకు కిటికీ డోర్లు, ఫ్యాన్లు లేవని విద్యార్థులు వారికి వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. సమస్యలు వెంటనే తీర్చేందుకు స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్, డీఈవో చొరవ చూపాలన్నారు. వెంటనే సమస్య పరిష్కరించకుంటే విద్యార్థులతో కలిసి నిరసన తెలుపుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు మధు, రమేశ్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

హైకోర్టు అసిస్టెంట్ ప్రభుత్వ న్యాయవాదిగా అంజమ్మ

హైకోర్టులో తోటి న్యాయవాదులతో అంజమ్మ

వంగూరు, ఆగస్టు 11 : మండలంలోని పొల్కంపల్లికి చెందిన న్యాయవాది అంజమ్మ హైకోర్టు అసిస్టెంట్ ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైనట్లు ఆమె ఆదివారం ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల విభాగానికి అసిస్టెంట్ ప్రభుత్వ న్యాయవాదిగా విధులు నిర్వహించనున్నారు. గత 11 ఏండ్లుగా కస్తూరి సురేందర్, అంజమ్మ భార్యభర్తలిద్దరు హైకోర్టులో న్యాయవాదులుగా ఉన్నారు. అంజమ్మ ఉస్మానియా యూనివర్సిటీలోలా, మహాత్మాగాంధీ కాలేజ్‌లో ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. అవకాశం కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే వంశీకృష్ణతో పాటు మండల కాంగ్రెస్ పెద్దలకు అడ్వకేట్ అంజమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.128 of 2024

Between
NEESTHAM CHITS (P) LTD., BR. Mahabubnagar ... **Disputant**
And
Md. Mustaq and others ... **Opponents**

NOTICE

To
1) Md. Mustaq S/o Md. Khadeer, aged 27 years, Occ: Business, R/o H.No.4-85, Peddamudunur Vg., Nagarkurnool Dist. 509 412.
2) Md. Fayaz S/o Md. Murthujavali, aged 27 years, Occ: Agriculture Extension Officer at Yadireddipally of Tadur Mdl, Nagarkurnool Dist., R/o H.No.12-35, Ramnagar Colony, Nagarkurnool town and Dist.,
3) Jaggani Sri Laxmaiah S/o J. Balaiah, aged 48 years, Occ: Dy. Tahsildar at Tahsildar Office, Nagarkurnool town and Dist. R/o H.No.1-61/1, Peddamuddanoor of Nagarkurnool Dist 509412.
4) Mohd. Khadeer S/o Mohd. Bade Sab, aged 62 years, Occ: Business, R/o H.No.2-34, Peddamudunnur Vg., Nagarkurnool Dist., 509 412.
Opponents

Claim for Recovery of Rs.3,93,569/- (Rupees Three Lakhs Ninty three Thousand Five hundred Sixty nine only)

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **24-08-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

"By the order of the Arbitrator"
Mahabubnagar

S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

ఇంకెన్నాళ్లో అవస్థ..?

- అర్ధాంతరంగా నిలిచిన బీటీరోడ్డు
- ఏడాదైనా పూర్తికాని పనులు
- కంకర రోడ్డుతో నిత్యం ప్రమాదాలు

ఏడాదిగా కంకరవేసి ఉన్న కుందారంతండా రహదారి

వెల్దండ, ఆగస్టు 11 : మాడ్గుల మండలం కలకొండ నుంచి కుందారం తండామీదుగా బైరాపూర్ గ్రామానికి వెళ్లే రహదారి అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని బైరాపూర్ నుంచి కుందారంతండా అటు నుంచి కలకొండ వరకు దాదాపు 3కిలోమీటర్ల మేర బీటీరోడ్డు నిర్మాణానికి అప్పటి కేసీఆర్ ప్రభుత్వం రూ.1.40కోట్లు మంజూరు చేసింది. అయితే రహదారిని తవ్వి కంకర పరిచారు. ఏడాదిగా కంకరమీద తారు వేయకపోవడంతో రహదారి అధ్వానంగా మారింది. రోజు ఏదో ఒకచోట బైక్ వాహనదారులు కంకరపై నుంచి వెళ్లడానికి ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. రూ.లక్షలు వెచ్చించి కంకరపరిచిన అధికారులు రహదారికి బీటీ వేయించక పోవడంతో ప్రజలకు శాపంగా మారింది. నిత్యం ప్రమాదాలకు గురవుతున్నామని కుందారంతండా, లాలుతండా, బైరాపూర్ గ్రామస్తులు వాపోతున్నారు. బైరాపూర్, కుందారంతండా, లాలుతండా, బైరాపూర్ తదితర గ్రామాల ప్రజలు నిత్యం వెల్దండ, కల్వకుర్తికి రాకపోకలు సాగిస్తుంటారు. కుందారంతండా నుంచి వెల్దండకు దాదాపు 20 కిలోమీటర్ల దూరంలో ఉండడంతో పనులు ముగించుకొని ఇంటికి వెళ్లేసరికి రాత్రివేళ అవుతుండడంతో రాళ్లపై నుంచి వెళ్లే సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని రహదారిని పూర్తి చేయాలని కోరుతున్నారు.

ఏడాదైనా పట్టించుకోవడం లేదు..

రోడ్డుపై కంకరపరిచి ఏడాది కావొస్తోంది. ఇప్పటివరకు ఎవరూ పట్టించుకోవడం లేదు. రహదారిపై పెద్దసైజు కంకరరాళ్లు వేశారు. రోడ్డువెడల్పు పర్చడంతో బైక్‌లు నడపడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు అదుపుతప్పి బోల్తా పడుతున్నాయి. అధికారులు చొరవ తీసుకొని వెంటనే రోడ్డును బాగు చేయాలి.

– మహేశ్‌నాయక్, కుందారంతండా

బిల్లులు రాకపోవడంతో జాప్యం..

పెండింగ్ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు చెబుతూనే ఉన్నాం. రహదారి పనులకు సంబంధించిన పాతబకాయి డబ్బులు పెండింగ్‌లో ఉన్నాయని అందువల్లే పనులు చేయడంలేదు. ప్రస్తుతం చారకొండ మండలం జూపల్లి నెమలిగుండు తండా పనులు ప్రారంభించాం. అది పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తాం.

–వెంకటేశ్వర సింగ్, డిప్యూటీ ఈఈ

వైద్య శిబిరం విజయవంతం

నాగర్‌కర్నూల్, ఆగస్టు 11: నాగర్‌కర్నూల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆవిస్ దవాఖాన హైదరాబాద్ వారి సహకారంతో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. వెరికోస్ మెయిన్స్(ఉబ్బిన సిరాలు) సమస్యలతో బాధపడుతున్న వారికి అవగాహన కల్పించి ఉచితంగా పరీక్షలుచేసి మందులు పంపిణీ చేశారు. 350మందికి పరీక్షలు చేయడంతో క్యాంపు విజయవంతమైందని లయన్స్‌క్లబ్ రీజినల్ చైర్మన్ తెప్ప శ్రీను తెలిపారు. లయన్స్‌క్లబ్‌పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌రాధాకృష్ణ పాల్గొని క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆవిస్ దవాఖాన డాక్టర్ గణేశ్, రుద్రేశ్, సిబ్బంది జగదీశ్, కృప, క్లబ్ ప్రెసిడెంట్ రాధ, ట్రెజరర్ నాగరాణి, డిస్ట్రిక్ట్ చైర్మన్ రాజవర్ధన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, అచ్యుతారెడ్డి పాల్గొన్నారు.

కల్వకుర్తి పట్టణంలో..

కల్వకుర్తి రూరల్, ఆగస్టు11 : కల్వకుర్తి పట్టణంలోని షిర్డీ సాయి సత్యసాయి ప్రశాంతి సన్నిధిలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పాల్గొని ప్రారంభించి రోగులకు మందులను పంపిణీ చేశారు. పలు రకాల వైద్యపరీక్షలను 412 మందికి నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సత్యసాయి సేవా సమితి ద్వారా నిర్వహిస్తున్న సేవలను వివరించారు. త్వరలో మరిన్ని సేవలను విస్తరిస్తామన్నారు. ప్రతినెలా రెండో ఆదివారం ప్రశాంతి సన్నిధిలో వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు రాజేశ్, సాయిచరణ్, చంద్రకాంత్, సింధు, సౌమ్య, శ్రీధర్ తదితరులు ఉన్నారు.



నాగర్‌కర్నూల్‌లో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

అచ్చంపేటలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

కల్వకుర్తిలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

అచ్చంపేట టౌన్, ఆగస్టు 11 : పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం షుగర్ టెస్ట్ ఉచిత క్యాంప్ నిర్వహించారు. డాక్టర్ లింగాచారి, వెంకటేశ్, లింగారెడ్డి, కిష్టయ్యగౌడ్ 150 మందికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్, సెక్రటరీ శ్రీనివాసులు, శివశంకర్, శ్రీనివాసులు, నరసింహారావు, చంద్రకుమార్, నరేశ్, గణపతి, రఘురాం, వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు భగీరథనాథ్, గౌరవాధ్యక్షుడు చందూనాయక్, సెక్రటరీ రమేశ్, ట్రెజరర్ నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా తీజ్ వేడుకలు

కన్యాతండాలో వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట రూరల్, ఆగస్టు 11 : గిరిజనుల గ్రామ దేవతల పండుగ తీజ్ వేడుకలను భాగంగా ఆదివారం ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మండలంలోని కాన్యతండా, పెద్ద తండా, బక్కలింగయ్యపల్లి తదితర గ్రామ పంచాయతీల్లో పాల్గొన్నారు. గిరిజనులతో కలిసి ఉత్సాహంగా నృత్యాలు చేశారు. నారు గల బుట్టలను సమీపంలోని వాగులో నిమ్మజ్జనం చేయడంతో వేడుకలకు ముగింపు పలుకుతుందని గ్రామ పెద్దలు తెలిపారు.

గుట్కాలు విక్రయించడం నేరం

కల్వకుర్తి రూరల్, ఆగస్టు11 : ప్రజల ఆరోగ్యానికి హాని కల్గించే గుట్కాలను విక్రయించడం చట్టరీత్యా నేరమని ఎస్సై మాధవరెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తిలో టేస్టీ పాన్‌షాప్, ఎస్ఆర్ పాన్ షాపులపై టూటౌన్ ఎస్సై రాంచందర్‌జీ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించి రూ.4వేల విలువగల గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. దుకాణ యజమానులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుట్కాలను విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు.

స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా వేణుగోపాలాచారి

వేణుగోపాలాచారి

కల్వకుర్తి రూరల్, ఆగస్టు 11 : కల్వకుర్తి స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడిగా వేణుగోపాలాచారి ఆదివారం ఎన్నికయ్యారు. పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ భవనంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, రవీంద్రచారిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలో వేణు గెలుపొందారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వాహకులు యాదగిరిచారి, జగన్మోహనాచారి, ఆంజనేయులు, దక్షిణామూర్తి వేణుచారికి గెలుపుపత్రం అందించి అభినందించారు. అనంతరం వేణు మాట్లాడుతూ స్వర్ణకారుల సంఘం అభ్యున్నతి, వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేశాచారి, శ్రీనివాసచారి, రమేశ్, మల్లికార్జున్, దయాకర్, అశోక్ ఉన్నారు.

పాలెం వెంకన్నకు వెండి ఆభరణాలు వితరణ

వెండి ఆభరణాలను అందజేస్తున్న దృశ్యం

బిజినేపల్లి, ఆగస్టు 11: మండలంలోని పాలెం గ్రామంలోని అలివేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామికి శ్రీరాములు, జయప్రద జ్ఞాపకార్థం తమ కుమారుడు రాఘవేందర్ కుటుంబసభ్యులు హరిక, హరిప్రియ, వినయ్ కుమార్, శ్రీలక్ష్మి, సాయిప్రసాద్, స్వామి వెండి ఆభరణాలను వితరణ చేశారు. అమ్మవారికి కిరీటం, కర్ణాభరణం వంటివి సమర్పించారు. రూ. 5లక్షల విలువగల ఆభరణాలను ఆలయ సిబ్బందికి అందజేశారు. అదేవిధంగా స్వామి, అమ్మవార్ల కల్యాణం నిర్వహించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

చెక్కు అందజేస్తున్న నాయకులు

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 11: మండలంలోని మారెడుమాన్‌దిన్నె గ్రామానికి చెందిన నాగమణి ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ.28, 500 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. కాగా బాధిత కుటుంబానికి మాజీ జెడ్పీటీసీ గౌరమ్మ ఆదివారం చెక్కును అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రయ్య, గాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

కల్వకుర్తి రూరల్, ఆగస్టు 11 : కల్వకుర్తి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్మల విద్యాలయం 2003-04 ఏడాదిలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వారికి విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను వారు సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులతో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకొని ప్రస్తుతం స్థితి గతులను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయశ్రీ, అమృత, ఉపాధ్యాయులు థామస్, సురేశ్, రాజశేఖర్, ప్రసాద్, సరళ, అరుణ, సునీత, విజయ పూర్వపు విద్యార్థులు ఉన్నారు.

బిజినేపల్లి మండలంలో..

బిజినేపల్లి, ఆగస్టు 11: బిజినేపల్లిలోని జెడ్పీ పాఠశాలలో 1981-82 ఏడాదిలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా తమకు చదువు చెప్పిన గురువులను సన్మానించారు. అనంతరం నాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. పాఠశాల అభివృద్ధికోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రాంచందర్, నర్సింహ, శివరామకృష్ణ తదితరులు ఉన్నారు.

బిజినేపల్లిలో ఆత్మీయ సమ్మేళనంలో గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

కల్వకుర్తిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

గ్రామ దేవతలకు గిరిజనుల పూజలు

అచ్చంపేట రూరల్, ఆగస్టు 11 : మండలంలోని జోగ్యతండాలో ఆదివారం గిరిజనులు గ్రామ దేవతలు మారెమ్మ యాడీ, సేవాలాల్ మహారాజ్‌లకు బెల్లం తయారు చేసిన పరమాన్నం, సజ్జరొట్టెలు ప్రత్యేక వంటకాలను నైవేద్యంగా సమర్పించారు. హోమం, ప్రత్యేక పూజలు చేశారు.

తాగునీటి సమస్య పరిష్కారం

లింగాల : ఆగస్టు 11 : మండలంలోని సూరాపూర్, మాడాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వాటర్‌ట్యాంక్ వద్ద మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీని ఆదివారం ఎంపీడీవో ఆంజనేయులు, ఎంపీవో చంద్రశేఖర్, కార్యదర్శి లలిత పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. జీపీ సిబ్బందితో కలిసి మరమ్మతులు చేయించడంతో గ్రామస్తులకు తాగునీటి ఇబ్బందులు తొలిగాయి.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

ఊర్కొండ, ఆగస్టు 11 : మండలంలోని ఊర్కొండపేటకు చెందిన బంగ్లాబాబు(హుస్సేన్) పదిరోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు నాగోజీ ఆదివారం కాంగ్రెస్ నాయకులు జకినాలపల్లి మాజీసర్పంచ్ అనిల్‌రెడ్డికి తెలిపారు. వెంటనే ఆయన స్పందించి బాధిత కుటుంబానికి తనవంతుగా రూ.5వేల పంపగా వారితోపాటు ఊర్కొండ పేట మాజీ సర్పంచ్ అనిత నాగోజీ రూ.5వేలు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు తిరుమణి రవిగౌడ్ రూ.2వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, కప్పెర నర్సింహ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా రహదారి

అచ్చంపేట రూరల్, ఆగస్టు 11 : మండలంలోని చేదురుబావి తండా సమీపంలో గుంతలుపడి రోడ్డు ప్రమాదకరంగా మారడంతో భయంభయంగా రాకపోకలు సాగించాల్సి వస్తున్నదని ప్రయాణికులు వాపోతున్నారు. ఐనోల్ ఎక్స్‌రోడ్డు నుంచి సిద్ధాపూర్ మీదుగా బక్కలింగయ్యపల్లి వరకు 50కిలోమీటర్ల పొడువు గల ఆర్‌అండ్‌బీ రహదారి గుంతలుపడి ప్రమాదాలకు గురవుతున్నారు. దీనికి తోడు వర్షాలు కురుస్తుండడంతో మరిన్ని ఇబ్బందులు తప్పడం లేదు.

ప్రమాదకరంగా మారిన చేదురుబావి తండా సమీపంలోని రోడ్డు

నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్డెక్కితే సీజ్ చేస్తాం

- ఎస్సై రామన్‌గౌడ్

పెంట్లవెల్లి ప్రధాన రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై రామన్‌గౌడ్

పెంట్లవెల్లి, ఆగస్టు11 : వాహనాదారులు తమ వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్డు పైకి తీసుకొస్తే సీజ్ చేస్తామని ఎస్సై రామన్‌గౌడ్ హెచ్చరించారు. మండలకేంద్రం సమీపంలోని కొల్లాపూర్-పెబ్బేరు ప్రధాన రహదారిపై వాహనాలను ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనదారులు నిబంధనల ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా తమ వద్ద ఉంచుకోవాలన్నారు. అదే విధంగా బైక్ వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం తాగి వాహనాలను నడిపితే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ క్రమంలో సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు జరిమానా విధించారు. ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది రాజన్‌గౌడ్, విష్ణుమూర్తి, మహేశ్, వేణు తదితరులున్నారు.

వాహనాల తనిఖీ

ఊర్కొండ, ఆగస్టు 11 : మండల కేంద్రంలోని 167జాతీయ రహదారిపై ఆదివారం తన సిబ్బందితో కలసి ఎస్సై వీరబాబు వాహనాల తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే కఠినచర్యలు తప్పవని ఆయన సూచించారు. బైక్‌పై త్రిబుల్‌రైడింగ్, మైనర్ బాల,బాలికలు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వీరబాబు తెలిపారు.

మాదిగ ఉపకులాల సంబురాలు

అచ్చంపేట టౌన్, ఆగస్టు 11 : సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ మాదిగలు, ఉపకులాల ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో విజయోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణకు మార్గం సుగమమైందన్నారు. అన్ని గ్రామాల నుంచి మాదిగలు భారీఎత్తున హాజరై డప్పుల దరువులు, డీజే పాటలతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలి

బల్మూరు, ఆగస్టు11: ఎస్సీ రిజర్వేషన్లపై ప్రధాని మోదీ నిర్దిష్టమైన హామీ ఇచ్చారన్ని, వెంటనే చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకురాలు ప్రియాంకగణేశ్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విజయోత్స ర్యాలీకి మండలంలోని మాదిగ సోదరులు అధికసంఖ్యలో తరలివచ్చారు.

సుప్రీంకోర్టు తీర్పుపై సంబురాలు చేసుకుంటున్న నాయకులు

చినుకుపడితే జాగరణే

బల్మూరు, ఆగస్టు 11 : మండలంలోని చెంచుగూడెంలో చినుకుపడితే జాగరణే శరణ్యంగా మారింది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఇండ్ల పైకప్పులు కూలిపోవడంతో, పాత ఇండ్లలోకి వర్షపు నీరు రావడంతో చెంచులు బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఐటీడీఏ పీవో, ఉన్నతాధికారులకు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గూడెంలో 80కుటుంబాలకు పైగా నిత్యం ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

చెంచుగూడెంలో ఇటీవల వానలకు కూలిన ఇంటిపైకప్పు